10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం | 22 ఫిబ్రవరి 2025 | పేజీలు 8



బౌరంపేట్ ఎస్ఆర్‌కేలో రెసిడెన్షియల్ అనుమతుల కమర్షియల్ నిర్మాణం..

## దుండిగల్ మున్సిపాలిటీలో...

# కమర్షియల్ దోపిడీ...?

### రెసిడెన్షియల్ అనుమతుల భవనంలో..! కమర్షియల్ కార్యకలాపాలు..!

### చతప్పుడు భవనానికి "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" జారీ అనంతరం "నారాయణ హైస్కూల్" బోర్డు..




రెసిడెన్షియల్ భవనంలో "నారాయణ హైస్కూల్" బోర్డు..




బౌరంపేట లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో రెసిడెన్షియల్ అనుమతుల కమర్షియల్ భవనం..

దుండిగల్ మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం..! ప్రమాదకర కట్టడాలని ప్రోత్సహిస్తుంది.. స్కూల్ విద్యార్థులను ప్రమాదంలో పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారు.. పలుచోట్ల రెసిడెన్షియల్ పర్మిషన్‌లు తీసుకుని కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మించడం పరిపాటిగా మారింది.. దీంతో ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన ఆదాయం అధికారుల జేబుల్లోకి మళ్లిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.. అక్రమార్కులతో చేతులు కలిపి తప్పుడు "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" జారీచేసి, లక్షల్లో ముడుపులు దండుకుంటున్నారని ఆరోపణలు లేకపోలేదు.. బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో రెసిడెన్షియల్ అనుమతుల భవనాన్ని "పాఠశాల నిర్వహణకు అద్దెకు ఇవ్వగా..! బౌరంపేట్ ఎస్ఆర్‌కే వెంచర్ కమాన్ పక్కనే ఓ రెసిడెన్షియల్ అనుమతులతో 100 ఫీట్ల రోడ్డులో అక్రమ సెల్లార్‌తో కమర్షియల్ నిర్మాణం, చేపట్టడం మున్సిపల్ అధికారుల అవినీతికి నిదర్శనం ఈ అక్రమ నిర్మాణాలు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 21:



సెట్‌బ్యాకులు ఆక్రమించి నిర్మాణాలు..

- దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్‌లో "రెసిడెన్షియల్ పర్మిషన్‌తో కమర్షియల్ కట్టడం"..
- టౌన్‌ప్లానింగ్ పర్యవేక్షణా లోపమా..? ముడుపుల మహాత్యమో కానీ..! మున్సిపల్ చర్యలు నిల్..
- పెన్ పవర్ వార్తా కథనాలతో గతంలో కమిషనర్, టిపిఎస్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం..
- కమిట్‌మెంట్‌తో వక్రమార్గంలో ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీచేసిన దుండిగల్ మున్సిపల్ అధికారులు..?
- సెట్‌బ్యాకుల్లో వాచ్‌మెన్ రూమ్ నిర్మాణం, సెల్లార్‌కి దారికూడా ఏర్పాటు చేసిన నిర్మాణ దారుడు..
- అపవాదు తమపై రాకూడదని.. రెండు నోటీసులు జారీచేసి చేతులు దులుపుకున్న టౌన్‌ప్లానింగ్..
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులను రిస్కులో పెడుతున్నారు..!
- టౌన్‌ప్లానింగ్ నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా.. నారాయణ హైస్కూల్‌కి అద్దెకి ఇవ్వడం విశేషం..

-2లో

# హైడ్రాకు హైకోర్టు వార్నింగ్..

### "హైడ్రా" అనుసరిస్తున్న తీరుపై..! హైకోర్టు అభ్యంతరం వ్యక్తం..



- తెలంగాణ హైకోర్టు మరోసారి హైడ్రాపై ఫైర్ అయింది..
- కొందరు వ్యక్తిగత కక్షతో హైడ్రాను సంప్రదించి తమకు అనుకూలంగా పనులపై అనుమానాలు వ్యక్తం
- ఇకపై జీవో 99 కి విరుద్ధంగా వెళ్తే హైడ్రాను రద్దు చేయాల్సి ఉంటుందని హెచ్చరించింది..
- సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ముత్తంగిలో ప్రవీణ్ అనే వ్యక్తి పిటిషన్‌పై హైకోర్టు విచారణ..
- ఈ విచారణకు హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ హాజరయ్యారు..

-3లో

# ఏటా మహిళలకు రెండు చీరలు ఇస్తాం

- ఆడపడుచు వస్తే ఎలాంటి చీర పెడతామో అలాంటి నాణ్యత కలిగిన చీర ఇస్తామన్న సీఎం
- మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్య
- మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్ పెన్ పవర్:మహిళా సమాఖ్య సభ్యులకు ఇక నుంచి ప్రతి ఏటా రెండు చీరలు ఇస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో పిట్టలను బెదిరించేందుకు పంట పొలాల చుట్టూ కట్టే నాణ్యతలేని చీరలు ఇచ్చారని, కానీ ఇప్పుడు సొంత ఆడపడుచు

-3లో



# దుండిగల్ మున్సిపాలిటీలో.. కమర్షియల్ దోపిడీ..?



లహరి గ్రీన్‌పార్క్‌లో గతంలో ఇలా కమర్షియల్ షెట్టర్‌లు..



పెన్ పవర్ దినపత్రికలో వార్త వచ్చిన వెంటనే అధికారుల సలహాతో, తాత్కాలిక ప్రహరీగోడ..

## అనుమతులు రెసిడెన్షియల్..! నిర్మాణం కమర్షియల్..!

దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో ఓ నిర్మాణదారుడు సర్వే నెంబర్ 541, 542, 544, 545, 547, 548, 554, 555, 560లో ప్లాట్ నెంబర్ 858ఎ, 859ఎ సుమారు 1000 గజాల స్థలానికి "2023 మే 30న" టిజి-బిపాస్ చట్టం ద్వారా రెసిడెన్షియల్ అనుమతులు తీసుకునాడు..
004339/BP/DTCP/3144/0020/2023 ప్రకారం, "సెల్లార్, గ్రౌండ్ + 4 అంతస్తులకు" అనుమతులు పొందాడు.. భవనం చుట్టూ నాలుగు వైపులా "4 మీటర్లు (సుమారు 13 ఫీట్లు) సెట్‌బ్యాకులు" ఉండాలి.. ఎలాంటి కమర్షియల్ నిర్మాణం చేపట్టకూడదు.. అయినప్పటికీ సంబంధిత నిర్మాణదారుడు సెట్‌బ్యాకులు కుదిస్తూ, ఒకవైపు సెట్‌బ్యాకు స్థలంలో వాచ్‌మెన్ రూమ్ నిర్మాణం, సెల్లార్‌కి వెళ్ళడానికి దారితో పాటు షెడ్డును నిర్మించాడు.. సంబంధిత అక్రమ కట్టడానికి మున్సిపల్ అధికారులు "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" జారీచేయడం గమనార్హం..మరోవైపు గ్రౌండ్‌లో 4 కమర్షియల్ షెట్టర్‌లు నిర్మించారని "పెన్ పవర్" దినపత్రికలో వార్తా కథనాలతో గతంలో ఉన్న మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారిని దృష్టికి తీసుకెళ్ళగా, మున్సిపాలిటీ నుండి అప్రమత్తమైన అధికారులు రెండు నోటీసులు జారీచేశారు..

- మొదటి పేజి తరువాయి

దుండిగల్ మున్సిపాలిటీని పరిపాలనా సౌలభ్యం కోసం, గ్రామాల అభివృద్ధి విస్తరణకై, ఐదు గ్రామ పంచాయతీలను ఏకంచేసి మున్సిపాలిటీగా ఏర్పాటు చేసినప్పటికీ..! కొందరు నేతలు, అధికారుల ధనదాహానికి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించి ప్రజలను రిస్కులో పెడుతున్నారు.. అనుమతులు ఉన్నా లేకునా, చర్యలకు తావులేని మున్సిపాలిటీ దుండిగల్ మున్సిపల్.. అధికారులను ప్రశ్నిస్తే సమాధానం ఉండదు, ఫోన్‌లు చేస్తే స్పందించరు..! ఒకరకంగా చెప్పాలంటే నియంతృత్వ విధానాలతో అధికారులు తమ నైజాన్ని ప్రదర్శిస్తున్నారు.. వీరికి తోడు ఏ పదవులు లేని కొందరు రాజకీయ పార్టీల నేతలు అండగా ఉండటం, అధికారుల్లో పారదర్శకత నశిస్తుంది.. డబ్బుంటే చేదు ఎవరికి చెప్పండి, సిఫార్సుల నెపంతో, టిజి-బిపాస్ చట్టాన్ని నిర్వీర్యం చేసి, అక్రమ నిర్మాణాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు.. దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్‌లో నిబంధనలతో పనిలేదు..! పర్మిషన్ ఉందా లేదా అనే అవసరం లేదు..! సెట్‌బ్యాకులు ఉన్నా లేకున్నా ముడుపులతో మటుమాయం అవుతాయి.. నేటి "పెన్ పవర్" దినపత్రికలో ఈ వార్తా కథనంతో మున్సిపల్ అధికారుల విధుల తీరును ఉన్నతాధికారులు గమనించవచ్చు..

**గతంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, టౌన్‌ప్లానింగ్ అధికారిని సంజునా, బిల్డింగ్ వివరాలకై ఎప్పుడు ఫోన్ చేసినా..! వాట్సప్‌లో మెస్సేజ్ పెట్టినా స్పందించలేదు.. కనీసం నూతన కమిషనర్ హయాంలో అయినా స్పందిస్తారని ఆశిద్దాం.. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్‌లు, టౌన్‌ప్లానింగ్ అధికారి కనుసన్నల్లోనే నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఈ అక్రమ కట్టడాలతో రుజువైంది..**

## రెసిడెన్షియల్ భవనాన్ని.. నారాయణ స్కూల్‌కి..

లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని సెట్‌బ్యాకులు కబ్జాచేసిన అక్రమ నిర్మాణ దారుడి కమర్షియల్ దందాపై మున్సిపల్ అధికారులు నోటీసులు జారీచేశారు.. కుక్కతోక వంకర చందంగా,సదరు నిర్మాణదారుడు చట్టాన్ని గౌరవించకుండా, బరితెగించి "నారాయణ హైస్కూల్" నిర్వహణకు అద్దెకు ఇవ్వడం విశేషం.. మరోవైపు సంబంధిత నిర్మాణ దారుడు, అధికారులకు ఏ మేరకు ముడుపులు సమర్పించుకున్నాడో కానీ..! ఎలాగు మేనేజ్ చేశామనే ధీమాతో , సెట్‌బ్యాకులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం, కమర్షియల్ కార్యకలాపాలు ప్రారంభించి "విద్యాసంస్థలకు", వ్యాపార సముదాయాలకి అద్దెకు ఇవ్వడంపై మేడ్చల్ జిల్లా "లోకల్‌బాడీ" అదనపు కలెక్టర్ దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.. ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ అనంతరం, అక్రమ నిర్మాణ దారుడి కమర్షియల్ కార్యకలాపాలపై "పెన్ పవర్" దినపత్రికలో వార్తా కథనాలు రావడంతో..! దుండిగల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, అపవాదు తమపై రాకూడదని, తెలివిగా వ్యవహరించారు.. టిజి-బిపాస్ చట్ట ప్రకారం రెండు నోటీసులు జారీచేసిన అధికారులు చర్యలు తీసుకోవడంలో మాత్రం జాప్యం వహిస్తూ కాలయాపన చేస్తున్నారు.. నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా బరితెగించి "నారాయణ హైస్కూల్‌కి" అద్దెకు ఇవ్వడం గమనార్హం..

## అనుమతుల్లేని పాఠశాలతో అడ్మిషన్‌లు సాధ్యమేనే..?

ఎస్టాబ్లిష్మెంట్ ఆఫ్ రికగ్నైజేషన్ అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్ ఆఫ్ స్కూల్ అండర్ ప్రైవేట్ మేనేజ్మెంట్ రూల్ 1993, రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎం.ఎస్ 01.. తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం ఒక రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో కమర్షియల్ కార్యకలాపాలతో స్కూల్ నిర్వహణ ఏలా సాధ్యపడుతుందని స్థానికులు విమర్శిస్తున్నారు.. అంతేకాకుండా ఈ స్కూల్‌కి ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్‌లు, ప్రచారం చేసుకోవడం చట్టవిరుద్ధంగా పేర్కొంటున్నారు.. రెసిడెన్షియల్ అనుమతి ఉన్న బిల్డింగ్‌లో "నారాయణ స్కూల్" నిర్వహణతో కమర్షియల్‌గా ఏర్పాటు చేశారు.. తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం స్కూల్ భవనాన్ని సీజ్ చేయాలని..! తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ ఆక్ట్ స్కూల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1993 ప్రకారం అనుమతులు పొందకుండా స్కూలును ఏర్పాటు చేయడం కానీ..! అడ్మిషన్‌లు తీసుకోవడం కానీ చట్ట విరుద్ధం.. తక్షణమే స్కూల్ భవనాన్ని సీజ్‌చేసి, అనుమతులు లేకుండా స్కూలు ప్రారంభించడంపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు..

## ప్రశ్నిస్తే తప్పుడు సమాధానం..

ఎస్‌ఆర్‌కే కమాన్ పక్కన రెసిడెన్షియల్ అనుమతుల అక్రమ నిర్మాణంపై అధికారులను ప్రశ్నిస్తే తప్పుదోవ పట్టిస్తున్నారు.. నిజానికి 100 ఫీట్ల రోడ్డుకు ఇంటి పర్మిషన్ ఇచ్చిన టౌన్‌ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ విస్మరించారు.. అక్రమ సెల్లార్‌తో పాటు 100 ఫీట్ల రోడ్డుకి మెట్లను నిర్మించి కమర్షియల్‌గా మార్చారు.. తప్పుదోవ పట్టించే విధంగా అధికారుల సమాధానం అవసరం ఏముంది..? మున్సిపల్ నిబంధనలు తుంగలోతొక్కి.. 100 ఫీట్ల రోడ్డుకు కమర్షియల్ అనుమతులు ఇవ్వకుండా మున్సిపల్ ఆదాయానికి గండికొట్టి జేబులు నింపు కుంటున్నారు.. అక్రమ "సెల్లార్‌తో" పాటు ఐదంస్తులు నిర్మిస్తున్న భవన నిర్మాణం సుమారు 800 గజాల్లో ఉంటుంది, సంబంధిత నిర్మాణానికి సుమారు 12-14 ఫీట్లవరకు చుట్టూ సెట్‌బ్యాకులు ఉండాలి..! కానీ సెట్‌బ్యాకులు లేవని, మరోవైపు రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకుని కమర్షియల్ కట్టడంతో 100 ఫీట్ల రోడ్డు ఎఫెక్ట్‌లో ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు..

## బౌరంపేట్ ఎస్‌ఆర్‌కే కమాన్ పక్కనే.. మరో అక్రమ భారీ కట్టడం..

బౌరంపేట్ "ఎస్‌ఆర్‌కే" గేట్ పక్కనే.. రెసిడెన్షియల్ పర్మిషన్‌తో కమర్షియల్ కట్టడంపై గత కమిషనర్ ప్రశ్నిస్తే కట్టుకథలు చెబుతున్నారు.. దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం తారాస్థాయికి చేరుకుంది.. మున్సిపల్ పరిధి బౌరంపేట్ నుండి మల్లంపేట్ వైపు వెళ్ళే 100 ఫీట్ల రహదారిలోని "ఎస్‌ఆర్‌కే" కమాన్ పక్కనే ఓ భారీ అక్రమ నిర్మాణానికి అధికారులు బరితెగించి సహకరిస్తున్నారు.. ఎస్‌ఆర్‌కే విల్లాల కమాన్ వద్ద ఉన్న సదరు భారీ అక్రమ నిర్మాణ అనుమతుల వివరాలు టౌన్‌ప్లానింగ్ అధికారులు గోప్యంగా ఉంచారు.. భారీ మొత్తంలో ముడుపులు పుచ్చుకుని, రెసిడెన్షియల్ పర్మిషన్‌తో కమర్షియల్ కట్టడాలకు సహకరిస్తున్నారు.. వెనుకవైపు రోడ్డుకి మున్సిపల్ పర్మిషన్ ఇచ్చినట్లు గతంలో కమిషనర్ తప్పుడు సమాధానం మున్సిపల్ దోపిడీకి నిదర్శనం...

# హైడ్రాకు హైకోర్టు వార్నింగ్..

## "హైడ్రా" అనుసరిస్తున్న తీరుపై..! హైకోర్టు అభ్యంతరం వ్యక్తం..



- తెలంగాణ హైకోర్టు మరోసారి హైడ్రాపై ఫైర్ అయింది..
- కొందరు వ్యక్తిగత కక్షతో హైడ్రాను సంప్రదించి తమకు అనుకూలంగా పనులపై అనుమానాలు వ్యక్తం
- ఇకపై జీవో 99 కి విరుద్దంగా వెళ్తే హైడ్రాను రద్దు చేయాల్సి ఉంటుందని హెచ్చరించింది..
- సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ముత్తంగిలో ప్రవీణ్ అనే వ్యక్తి పిటిషన్‌పై హైకోర్టు విచారణ..
- ఈ విచారణకు హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ హాజరయ్యారు..

**హైదరాబాద్, పెన్ పవర్, ఫిబ్రవరి 21:** తెలంగాణలో హైడ్రా ఎంతటి సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే.. ఇందులో కొంత పాజిటివ్ ఫలితాలు ఉన్నప్పటికీ..! మరికొన్ని ప్రతికూల సమస్యలు కూడా వస్తున్నాయి.. ఇప్పుడు హైకోర్టు కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించి, హైడ్రాను నిలదీసింది.. కొందరు వ్యక్తిగత కక్షతో హైడ్రాను సంప్రదించి తమకు అనుకూలమైన పనులు చేయించుకుంటున్నారని హైకోర్టు అనుమానం వ్యక్తం చేసింది.. ఎన్నిసార్లు ఈ విషయాన్ని చెబుతున్నా పట్టించుకోకుండా హైడ్రా ఇష్టానుసారంగా పని చేస్తోందని తెలంగాణ హైకోర్టు మరోసారి ఫైర్ అయింది. ఇకపై జీవో 99కు విరుద్దంగా వెళ్తే మాత్రం హైడ్రాను రద్దు చేయాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది.. డాక్యుమెంట్స్ చూసి నిర్ణయాలు ఎలా తీసుకుంటారని ఆ హక్కు హైడ్రాకు ఎక్కడిదని కోర్టు ప్రశ్నించింది.. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ముత్తంగిలో ప్రవీణ్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారించింది.. వివరాలు పరిశీలించకుండా తన షెడ్‌ను కూల్చేశారని ఆయన వేసిన పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేశారు. ఈ విచారణకు హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ హాజరయ్యారు.

గాయత్రి మెంబర్స్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదుతోనే హైడ్రా చర్యలు తీసుకుందని బాధితుడు తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు..

ఈ నిర్మాణాలకు 2023 నవంబరు 15న పంచాయతీ అనుమతులు తీసుకున్నామని వెల్లడించారు..



## హైడ్రా వాదనలతో.. న్యాయమూర్తి సీరియస్..

బాధితుడి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపిన వివరాలతో.. సంబంధిత పంచాయతీ అనుమతులు, పంచాయతీ కార్యదర్శిని బెదిరించి తీసుకున్నారని కోర్టుకు హైడ్రా వివరించింది.. 2025లో వాటిని రద్దు చేసినట్టు కోర్టుకు తెలిపారు.. హైడ్రా న్యాయవాది. అన్ని ధ్రువపత్రాలు పరిశీలించిన తర్వాతనే చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు 'బుల్డోజర్ కేసు' సందర్భంగా రోడ్లకు అడ్డంగా ఉన్న నిర్మాణాలు కూల్చివేయవచ్చని పేర్కొందని గుర్తు చేశారు. హైడ్రా న్యాయవాది వాదనలతో న్యాయమూర్తి సీరియసస్ అయ్యారు. పరిష్కరిస్తున్న కొద్దీ హైడ్రపై పిటిషన్లు వస్తూనే ఉన్నాయని అన్నారు. బెదిరించి అనుమతులు తీసుకున్నట్టు ఎలా చెబుతారని నిలదీశారు. అనుమతులు ఇచ్చిన తర్వాత రద్దు చేసే వరకు రెండేళ్ల పాటు ఏం చేశారని ప్రశ్నించారు.. ఫిర్యాదు చేసిన వాళ్లు గతంలో ఎందుకు చేయలేదని అనుమానం వ్యక్తం చేశారు. హైడ్రా వచ్చే వరకు వాళ్లు ఎందుకు మౌనంగా ఉన్నారని అన్నారు. హైడ్రా భుజాన తుపాకీ పెట్టి కాల్చే ప్రయత్నం చేస్తున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అసలు పార్కు స్థలం అని నిర్ణయించాల్సింది ఎవరని, సివిల్ కోర్టులో తేల్చుకోవాల్సిన విషయాన్ని మీరు ఎందుకు జోక్యం చేసుకున్నారని ప్రశ్నించింది. అ స్థలంలో నిర్మాణాలు చేపట్టే వ్యక్తిని కబ్జాదారుగా అనడానికి రైట్ ఎక్కడుందన్నారు. ప్రస్తుతానికి ఆ స్థలంలో యథాస్థితిని కొనసాగించాలని ఆదేశించి కౌంటర్ దాఖలు చేయాలని హైడ్రాను ఆదేశించింది. కేసు విచారణను మార్చి 5కి వాయిదా వేశారు.

# ఏటా మహిళలకు రెండు చీరలు ఇస్తాం

- మొదటి పేజి తరువాయి

పండుగపూట ఇంటికి వస్తే ఎలాంటి మంచి చీరను పెడతామో అలాంటి నాణ్యతతో కూడిన చీరలను ఇస్తామని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లాలోని అప్పక్‌పల్లెలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ముఖ్యమంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలేదని విమర్శించారు. మహిళా సంఘాలు ఆర్థికంగా మరింతగా ఎదగాలని అన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేయాలని నిర్ణయించామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమాఖ్యలో 67 లక్షల మంది ఉన్నట్లు చెప్పారు. ఈ సభ్యులకు ఇక నుంచి రూ. 1,000 కోట్ల ఖర్చుతో ఏడాదికి రెండు చీరలు ఇస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శిల్పారామం వద్ద మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దీనిని మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలుత ప్రతి జిల్లాలో ఒకచోట ప్రభుత్వ భూముల్లో మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కటైనా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో పాఠశాలల నిర్వహణ బాగుండేలా మహిళలు చొరవ తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో వసతులు సరిగ్గా లేకపోయినా, ఉపాధ్యాయులు లేకపోయినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. నిధులను ప్రభుత్వం ఇస్తుందని, నిర్వహణ మాత్రం మహిళలదే బాధ్యత అన్నారు. నిధులు ఇచ్చినా నిర్వహణ లేకపోతే ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

## నలుగురు స్టూడెంట్స్ మిస్సింగ్

**హైదరాబాద్: పెన్ పవర్:** అంబర్ పేట్ లో నలుగురు విద్యార్థులు మిస్సింగ్ అయ్యారు. ప్రేమ్ నగర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు, పరీక్షలో కాపీ కొడుతుండగా దొరికిపోయారు. తల్లిదండ్రులకు చెప్తానని టీచర్లు అనడంతో సాయంత్రం ఇంటికి వచ్చి డ్రెస్ మార్చుకొని ఇంట్లో నుంచి స్టూడెంట్స్ వెళ్లిపోయారు. కనిపించిన నికిత్, హర్ష, అజ్మత్, నితీష్ సికింద్రాబాద్ లోని సీసీటీవీలో కనిపించారు. పోలీసులు సీసీటీవీ ఫూటేజ్ ఆధారంగా వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

## నడి రోడ్డులో డాక్టర్ పై హత్యయత్నం

**వరంగల్: పెన్ పవర్:** వరంగల్ జిల్లాలో దారుణం జరిగింది. కారులో వెళుతున్న వ్యక్తిని కారు ఆపి. ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేసి దుండగులు పారిపోయారు. వరంగల్ – బట్టుపల్లి మధ్య రహదారిపై ఘటన జరిగింది. దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని పోలీసులు 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. దాడిలో గాయపడిన వ్యక్తి డా.గాదె సిద్ధార్థ రెడ్డి గా గుర్తించారు. దాడికి పాల్పడింది ఎవరు.అనే అన్ని కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు.

## ముఖ్యమంత్రిని అవమానించారంటూ కేసు నమోదు... హైకోర్టులో కేటీఆర్ పిటిషన్

- రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేశారని కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదు
- కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు
- బాణసంచా కాల్చారంటూ ముషీరాబాద్‌లో మరో కేసు
- కేసులు కొట్టివేయాలంటూ వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసిన కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను తాను అవమానించలేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన వ్యాఖ్యలతో రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగలేదని పేర్కొన్నారు. తన వ్యాఖ్యల వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అవమానించారంటూ కాంగ్రెస్ కార్యకర్త చేసిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద ముఖ్యమంత్రి రూ. 2,500 కోట్లు తీసుకున్నట్లు కేటీఆర్ ఆరోపణలు చేశారని కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో బాణసంచా కాల్చినందుకు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లను దాఖలు చేశారు. ఎలాంటి కారణాలు లేకుండా పోలీసులు కేసు నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు ఈ పిటిషన్లపై తదుపరి విచారణను మార్చి 18వ తేదీకి వాయిదా వేసింది.

## సీఐ బత్తుల శ్రీనివాస రావు విధులనుంచి తొలగింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** సస్పెన్షన్లో ఉన్న సీఐ బత్తుల శ్రీనివాసరావును విధుల్లోంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో రామారావు అనే వ్యక్తి చేసిన ఫిర్యాదులో నిజాలు నిర్ధారణ కావడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఆర్థిక లావాదేవీల విషయంలో రూ. 35 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా మోసం చేశారని రామారావు ఫిర్యాదుతో 2021లో గుంటూరు నగరంపాలెం ఠాణాలో శ్రీనివాసరావుపై జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇదే కేసులో ప్రస్తుతం సస్పెన్షన్లో ఉన్నారు. ఇతనిపై నగరంపాలెంలో మూడు, అరండల్పేట్లో ఒకటి, విశాఖపట్నం, తెనాలిలో పలు చీటింగ్ కేసులున్నాయి. గురజాల మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరావు కోడలు బస్సులో వెళ్తుండగా ఆమె బంగారం చోరీ అయింది. ఆ కేసు దర్యాప్తులో కూడా చేతివాటం చూపినట్లు అప్పట్లో వార్తలొచ్చాయి. కొన్నాళ్లు రాజుపాలెంలో ఐస్క్రీం వ్యాపారం చేసి ఒకరిని మోసగించారు. విశాఖపట్నంలో విశ్రాంత ఆర్మీ అధికారికి రూ. 35 లక్షలు మేర మోసం చేశారు. ఈయన స్వస్థలం ప్రకాశం జిల్లా పోతవరం గ్రామం. గుంటూరు విద్యానగర్లో స్థిరపడ్డారు. తొలుత నకరికల్లు, పెదకూరపాడు, ఈపూరు, పిడుగురాళ్ల, నరసరావుపేటలో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. తర్వాత పదోన్నతిపై నరసరావుపేట, గుంటూరులో సీఐగా చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి ఆరోగ్య పరిస్థితి విషమం...
# కేసీఆర్ ఆసుపత్రికి వెళ్లింది పరామర్శకేనా?

- నాలుగు రోజులుగా ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాగంటి గోపీనాథ్
- పరిస్థితి విషమంగా ఉన్నట్టు బంధువులు కూడా చెబుతున్న వైనం
- గోపీనాథ్ ను పరామర్శించేందుకే ఆసుపత్రికి కేసీఆర్ వెళ్లినట్టు సమాచారం



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్టుగా తెలుస్తోంది. కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధ పడుతున్న ఆయన గత నాలుగు రోజులుగా హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్టు బంధువులు కూడా చెపుతున్నారు. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ వర్గాలు కూడా చెపుతున్నాయి. అయితే గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి గురించి అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిన్న ఏఐజీ ఆసుపత్రికి వెళ్లిన సంగతి తెలిసిందే. సాధారణ వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి ఆయన వెళ్లారని పార్టీ శ్రేణులు చెప్పినప్పటికీ... గోపీనాథ్ ను పరామర్శించడానికే ఆయన వెళ్లారని తెలుస్తోంది. గోపీనాథ్ కు కిడ్నీ సమస్యలు ఉన్నప్పటికీ ఆయన నిర్లక్ష్యం చేశారని... దీంతో సమస్య పెద్దదయిందని చెపుతున్నారు. ట్రీట్మెంట్ తీసుకుంటున్నప్పటికీ నాలుగు రోజుల క్రితం ఆయన మరింత అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించినట్టు వైద్యులు చెప్పినట్టు సమాచారం.

# పోటీ నుంచి తప్పుకున్న బీఆర్ఎస్.. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం







**హైదరాబాద్ పెన్ పవర్:**జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మరోసారి ఏకగ్రీవమైంది. ఇద్దరు %దీ=ూ% కార్పొరేటర్లు నామినేషన్ విత్ డ్రా చేసుకున్నారు. %దీ=ూ% ఉపసంహరణతో స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం కావడం గమనార్హం. తమకు సంఖ్యాబలం లేకపోవడంతో పోటీ నుంచి బీఆర్ఎస్ తప్పుకుంది. స్టాండింగ్ కమిటీకి %వీ×వీ% నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7, %దీ=ూ% నుంచి 2 నామినేషన్లతో కలిపి మొత్తం 17 నామినేషన్లు దాఖలయ్యాయి. 15 మెంబర్లు ఉండే స్టాండింగ్ కమిటీకి %దీ=ూ% ఉపసంహరణతో ఎన్నిక లేకుండా %వీ×వీ%, కాంగ్రెస్ సభ్యులతో ఏకగ్రీవం అయింది. 15 స్టాండింగ్ కమిటీ మెంబర్లకు గాను ఎనిమిది మంది %వీ×వీ%, ఏడుగురు కాంగ్రెస్ సభ్యులు ఉండనున్నారు. గత పదేళ్ల నుంచి మొదటి సారి స్టాండింగ్ కమిటీలో కాంగ్రెస్ కార్పొరేటర్లకు చోటు దక్కింది. గ్రేటర్‌లో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వీరిలో ఇద్దరు మరణించగా, ఇద్దరు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. దీంతో 146 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వీరిలో 39 మంది బీజేపీ, 42 మంది బీఆర్ఎస్, 24 మంది కాంగ్రెస్, 41 మంది ఎంఐఎం కార్పొరేటర్లు ఉన్నారు. 15 మందితో కూడిన స్టాండింగ్ కమిటీని ఎన్నుకోవాలంటే 74 మంది కార్పొరేటర్లు ఏకపక్షంగా ఉండాలి. గతంలో ఎంఐఎం నుంచి ఏడుగురు, బీఆర్ఎస్ నుంచి 8 మంది సభ్యులతో స్టాండింగ్‌కమిటీని ఎన్నుకున్నారు. ఏ పార్టీకి క్లియర్ మెజారిటీ లేకపోవడంతో ఎంఐఎంతో కలిసి బీఆర్ఎస్‌మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. ఏడాది కాలపరిమితి ఉండే స్టాండింగ్ కమిటీలో గత మూడు సార్లు బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులే ఉన్నారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ఓడిపోయాక, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి అధికార కాంగ్రెస్ లో చేరారు. వారితోపాటు పలువురు పార్టీ మారారు.

# కూతురి పెండ్లి.. మండపంలోనే గుండెపోటుతో తండ్రి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**కాళ్లు కడిగి బిడ్డ కన్యాదానం చేయాల్సిన తండ్రి..అప్పటివరకు హుషారుగా బిడ్డ పెండ్లి పనుల్లో మునిగి తేలాడు..బంధువులను ఆహ్వానించారు. కళ్యాణ మండప మంతా కలియ తిరిగి పెళ్లి పనులు చూసుకున్నాడు. అయితే ఇంతలోనే మాయదారి గుండెపోటు.. అప్పటివరకు హుషారుగా తిరిగిన వ్యక్తి కుప్ప కూలాడు. కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం.. కన్న కూతురు పెండ్లి జరుగుతుండగా.. పెండ్లి మండపంలోనే గుండెపోటుతో కుప్పకూలిపో యాడు ఓతండ్రి. ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో పెండ్లి ఇంట్లో విషాదం నెలకొంది. భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లికి చెందిన కుడిక్యాల బాలచంద్రం (54) గుండెపోటుతో మృతిచెందారు. జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న బాలచంద్రం..శుక్రవారం (ఫిబ్రవరి 21) న తన పెద్ద బిడ్డ





మహాలక్ష్మీ పెండ్లి స్థానిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.. కుటుంభసభ్యులు, బంధువులు అందరూ పెండ్లి మండపం చేరుకున్నారు. పెళ్లి తంతు మొదలైంది. తాళికట్టే కొద్ది సమయానికి ముందు బాలచంద్రం ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. చికిత్సకోసం బాలచంద్రాన్ని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు కుటుంబసభ్యులు. బాలచంద్రానికి సీపీఆర్ చేసి పరీక్షించారు డాక్టర్లు.. అప్పటికే గుండెపోటుతో చనిపోయినట్లు నిర్ధారించారు.

# బిల్వ దళాలతో పూజిస్తే ఎలాంటి ఫలితం వస్తుంది.. పార్వతి దేవికి.. పరమేశ్వరుడు చెప్పిన కథ ఇదే..!

**హైదరాబాద్ పెన్ పవర్:**శివ ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. అంటే ప్రకృతిలో దైవ్నా లేకుండా ఏమీ జరగదని పురాణాల ద్వారా జరుగుతుంది. ముఖ్యంగా పరమేశ్వరుడికి ఆజ్ఞ లేకుండా 14 లోకాలలో కూడా ఏమీ జరగదు. అందుకే శివుడి అనుగ్రహం కోసం భక్తులు ఉపవాసాలు, రుద్రాభిషేకాలు, రుద్రాక్షమాలధారణలు, విభూతి ధారణలు, జాగరణలు.. శివరాత్రి రోజు కళ్యాణాలు..ప్రత్యేక పూజలు చేస్తారు. అయితే ఏదో పూజ చేశామంటే చేశామన్నట్లు కాకుండా ఏదైనా ప్రయోజనముందా అని ఆలోచన చేయాలి. భక్తితో శ్రద్దగా.. చిత్తశుద్దితో చేయాలి. ఈ ప్రశ్నకు సమాధానం సాక్షాత్తూ ఆ పరమేశ్వరుడే ఓ కథ రూపంలో పార్వతి దేవికి చెప్పాడుపూర్వకాలంలో అందరూ వారి కుల వృత్తులపై ఆధారపడి జీవించేవారు. ఎవరు ఏ కులంలో పుట్టాలి.. అనే విషయం గత జన్మలో చేసిన పాప పుణ్యాల ఆధారంగా.. నిర్ధారణ జరుగుతుంది. ఎవరైనా సరే తెలిసో.. తెలియకో.. దైవ ప్రార్ధన కాని.. పూజ కాని చేస్తే తప్పక ఫలితం ఉంటుందని పరమేశ్వరుడు.. పార్వతిమాతకు వివరించాడు. పూర్వం ఓ బోయవాడు వృత్తి రీత్యా అడవికి జంతువులను వేటాడేందుకు వెళ్లాడు. బోయవారి వృత్తి వేటాడటం. అయితే ఓ రోజు ఆ బోయవానికి వేటాడేందుకు ఎలాంటి జంతువు కనపడలేదు. ఇక చేసేదేమీ లేక నిరాశతో ఇంటి దారి పట్టాడు. అలా వెళ్తున్నప్పుడు దారి మధ్యలో ఓ సరస్సు కనపడింది. అయితే ఇక్కడకు నీళ్లు తాగేందుకు ఏదైనా జంతువు వస్తుందని... దానిని వేటాడవచ్చని .. అక్కడ ఉన్న చెట్టుపై బాణాన్ని ఎక్కుపెట్టి కూర్చున్నాడు. ఆ బోయవానికి శివ .. శివ.. అనడం ఊతపదంగా అలవాటు. ఆ పదానికి ఎంత శక్తి ఉంటుందో అతనికి తెలియదు. కాని ప్రతిసారి శివ..శివ అంటుంటాడు. చెట్టుపై నుంచి చూస్తే సరస్సు దగ్గరకు వచ్చే జంతువులు కనపడేలా.. చెట్టుకు ఉన్న ఆకులు.. కొమ్మలు విరిచి కిందపడేశాడు.



ఇంతలో ఓ ఆడజింక అటుగా వచ్చింది. దాని మీదకు బాణం ఎక్కుపెట్టగా.. జింక మానవ గొంతులో తనను సంహరించవద్దని వేడుకుంది. తనను చంపటం అధర్మమంటూ, ప్రాణభిక్షణ పెట్టమని ప్రాధేయపడింది. మాములుగా అయితే అతడి మనస్సు క్రూరంగా ఉండేది. కానీ ఆ జింక మానవ భాషలో మాట్లాడేసరికి ఏం చేయలేకవదిలేశాడు. అలా రెండో జాము కూడా గడిచింది. ఇంతలో ఇంకొక ఆడ జింక అటుగా వచ్చింది. దాన్ని కూడా సంహరించాలని అతడు భావించగా.. తను బక్కపల్చగా ఉన్నానని, తన మాంసంతో మీ కుటుంబం ఆకలి తీరదంటూ విడిచిపెట్టమని కోరింది. మరికాసేపటికి నీకు ఏ జంతువు దొరకనట్లయితే తానే తిరిగివస్తానని వేడుకొంది. మొదటి జింక కూడా ఇలాగే పలికేసరికి ఆశ్చర్యపోయిన వేటగాడు తన ప్రాప్తం ఇంతే అనుకొని దాన్ని విడిచిపెట్టి ఇంకో జంతువు కోసం ఎదురుచూశాడు.

ఇంతలో మూడో జాము గడిచేసరికి ఓ మగ జింక అతడికి కనిపించింది. దాన్ని బాణంతో సంహరిద్దామని అనుకునేంతలో ఆ మగ జింక కూడా మానవభాషలో మాట్లాడింది. రెండు ఆడజింకలు ఇటుగా వచ్చాయా అని అతడిని అడిగింది. వచ్చాయని, తనకు ఏ జంతువు దొరక్కపోతే తామే వస్తామని తనకు చెప్పినట్లు కూడా వేటగాడు మగజింకకు చెప్పాడు. అప్పుడా మగజింక అయితే ఆ రెండు జింకలను ఓ సారి చూసి వస్తానని అప్పుడు తనను చంపమని పలికి వెళ్లింది. ఇంతలో నాలుగో జాము కూడా గడిచి సూర్యోదయమైంది. తనకు మాటిచ్చిన మూడు జింకల కోసం ఎదురుచూస్తూ చెట్టుమీదనే కూర్చున్నాడు వేటగాడు.

ఇంతలో మరోక జింక.. దాని పిల్ల అటుగా రావడం గమనించాడు. విల్లెక్కుపెట్టిన బోయవాడితో ఆ జింక కూడా తన పిల్లను ఇంటి వద్ద విడిచి వస్తానని అప్పటివరకు ఆగమని పలికి చెప్పి వెళ్లింది. మరికొద్ది సేపటికి నాలుగు జింకలు బోయవాడికిచ్చిన మాట ప్రకారం వచ్చి సత్యనిష్టతో తనను చంపమంటే తనను చంపమని ప్రాధేయపడ్డాయి. ఆ జింకల సత్ప్రవర్తన వేటగాడిలో మార్పు తీసుకొచ్చింది.

అయితే ఆ రాత్రంతా అతడు కూర్చున్నది మారేడు చెట్టు కావడం, అతడికి తెలియకుండానే శివ నామస్మరణం చేయడం, తన చూపునకు అడ్డువచ్చిన మారేడు ఆకులు కోసి కిందపడేటం చేశాడు. ఆ చెట్టుకిందనే ఓ పాత శివలింగం ఉండటం వల్ల ఆ మారేడు దళాలు లింగంపై పడ్డాయి. దీంతో మారేడు దళ పూజా ఫలితాన్నిచ్చింది. నాలుగో జాము వరకు మెలకువతో ఉన్నాడు కాబట్టి జాగరణ ఫలితం వచ్చింది.బోయవాడు క్రూరాత్ముడైనప్పటికీ ఈ పుణ్యకార్యాల వల్ల అతడి మనస్సు నిర్మలమైంది. పైగా జింకల సత్యనిష్ఠ అతడిని పూర్తిగా మార్చి వేసింది. ఆరోజు శివరాత్రి పర్వదినం అని తెలియకపోయినా అనుకోకుండా చేసిన పూజా ఫలం వల్ల అతడు హింసను విడనాడు. జింకలు తమ సత్యనిష్ఠతో పరమేశ్వర అనుగ్రహం పొంది మృగశిర నక్షత్రంగా మారాయి. వేటగాడు ఆ నక్షత్రానికి వెనుక ఉజ్వలంగా ప్రకాశిస్తూ లుబ్ధక నక్షత్రం అనే పేరుతో నిలిచిపోయాడు. హింస చేయాలనుకున్నప్పుడు క్షణకాలం ఆగి ఆలోచిస్తే మనస్సు దాని నుంచి మరలుతుంది. జింకలను చంపడంలో కాలయాపన చేసి బోయవాడు చివరకు అహింసావాదిగా మారగలిగాడు.

## కారు ను డీ కొన్న ట్రావెల్స్ బస్సు. బాలిక మృతి , ముగ్గురికి గాయాలు.

**హైదరాబాద్ పెన్ పవర్:** కారు ను ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బాలిక మృతి చెందింది. ముగ్గురికి గాయాలు అయ్యాయి. నాయుడుపేట– పూతలపట్టు ప్రధాన రహదారిలోని ఆర్ సి పురం జంక్షన్ వద్ద ఘటన జరిగింది. కదిరికి చెందిన వేణుగోపాల్, అతడి భార్య అశ్విని, కుమార్తె హరిప్రియ, మరొకరు కారులో ప్రయాణం చేస్తున్నారు. శ్రీకాళహస్తి దైవ దర్శనం చేసుకున్న కుటుంబ సభ్యులు తిరుమల వెళుతుండగా ఆర్ సి పురం జంక్షన్ వద్ద మలుపు తీసుకుంటుండంగా బెంగళూరు నుండి తిరుపతికి వస్తున్న ట్రావెల్స్ బస్సు అతివేగంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద ఘటనలో హరిప్రియ (4) అక్కడకక్కడే మృతి చెందింది. కళ్ళ ఎదుటే కూతురు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు. రక్త గాయాలతో బోరున విలపించారు.

## ఒకే వేదికపై సీఎం రేవంత్ రెడ్డి, డీకే అరుణ...

- నారాయణపేట జిల్లాలో రేవంత్ పర్యటన
- అప్పక్ పల్లిలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంకు ప్రారంభోత్సవానికి హాజరు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- రేవంత్ రెడ్డితో పాటు పాల్గొన్న బీజేపీ ఎంపీ డీకే అరుణ



**హైదరాబాద్ పెన్ పవర్:**సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాలో పర్యటించారు. అప్పక్ పల్లిలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సభ్యులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. ఒకే వేదికపై సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ ఎంపీ డీకే అరుణ కనిపించారు. రేవంత్ రెడ్డిపై డీకే అరుణ పలు సందర్భాల్లో విమర్శలు చేస్తుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఇద్దరూ ఒకే వేదికను పంచుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక, రేవంత్ రెడ్డి, డీకే అరుణ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఈ పర్యటన సందర్భంగా పలుమార్లు రేవంత్, డీకే అరుణ నవ్వుతూ మాట్లాడుకోవడం కనిపించింది.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ వ్యవహరించింది

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి గట్టి కౌంటర్ ఇచ్చింది బీఎస్పీ నేత మాయావతి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ వ్యవహరించిందని, దాని వల్లే ఢిల్లీలో బీజేపీ గెలిచినట్లు మాయావతి పేర్కొన్నారు. అయితే ఎన్నికల సమయంలో.. ఇండియా కూటమికి బీఎస్పీ మద్దతు ఇవ్వలేదని, ఇది నిరుత్సాహానికి గురిచేసినట్లు ఇటీవల రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బెహన్‌జీ తమతో కలిసి పనిచేస్తే, బీజేపీ నెగ్గేది కాదన్నారు. రాహుల్ చేసిన ఆరోపణలకు ఇవాళ మాయావతి కౌంటర్ ఇచ్చారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆమె పోస్టు చేశారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ పనిచేసిందన్న విషయం అందరికీ తెలుసు అని, దాని వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చినట్లు ఆమె ఆ పోస్టులో పేర్కొన్నారు.

## పోలేపల్లిలో ఎల్లమ్మ తల్లికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

- వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- రేణుకా ఎల్లమ్మ ఆలయ సందర్శన
- రేవంత్ రెడ్డికి అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించిన ఆలయ వర్గాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. దుద్యాల మండలం పోలేపల్లిలోని రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం పోలేపల్లిలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. కాగా, ముఖ్యమంత్రికి ఆలయ వర్గాలు ఎల్లమ్మ తల్లి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పొంగులేటి, జూపల్లి, దామోదర రాజనర్సింహ తదితరులు కూడా పాల్గొన్నారు.

## ప్రియురాలితో జీహెచ్ఎంసీ జేసీ సహజీవనం... పట్టుకుని చితక్కొట్టిన భార్య




**హైదరాబాద్ పెన్ పవర్:**ఉద్యోగం, క్యాంపుల పేరుతో రోజుల తరబడి ఇంటికి రాకుండా బయటే గడిపేస్తున్న భర్తపై నిఘా పెట్టిందో భార్య. దీంతో క్యాంపుల పేరుతో భర్త మరో యువతితో కాపురం పెట్టిన విషయం బయటపడింది. ఈ విషయం తెలుసుకున్న భార్య ఆగ్రహంతో తన పుట్టింటి వాళ్లు, బంధువులను వెంటబెట్టుకుని వెళ్లి భర్తను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. ఆపై కోపం పట్టలేక భర్తను, ఆయన ప్రియురాలిని ఎడాపెడా వాయించింది. వెంట వెళ్లిన బంధువులు కూడా తలో చెయ్యి వేయడంతో సదరు భర్త పరిస్థితి దారుణంగా మారింది. హైదరాబాద్ లోని వారాసిగూడలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకెళితే... జీహెచ్ఎంసీలో జాయింట్ కమిషనర్ గా పనిచేస్తున్న జానకిరామ్ ఇటీవల ఇంటికి వెళ్లడం తగ్గించాడు.

క్యాంపులు, ఉద్యోగ బాధ్యతలని చెబుతూ ఎక్కువకాలం ఇంటికి దూరంగా ఉంటున్నాడు. దీంతో జానకిరామ్ పై ఆయన భార్య కల్యాణి నిఘా పెట్టింది. దీంతో జానకిరామ్ బండారం బయటపడింది. తనకన్నా ఇరవై ఏళ్లు చిన్నదైన యువతితో జానకిరామ్ వారాసిగూడలో ఏకంగా కాపురమే పెట్టినట్లు తేలింది. దీంతో బంధువులతో కలిసి భార్య కల్యాణి వారాసిగూడలోని జానకిరామ్ ఫ్లాట్ కు వెళ్లింది. ఆ సమయంలో మరో యువతితో రాసలీలల్లో మునిగిన భర్తను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని చితకబాదింది. ఆపై జానకిరామ్ తో పాటు ఆ యువతిని పోలీసులకు అప్పగించింది.

# తల్లిని ఇంట్లో బంధించి.. పుణ్యం కోసం కుంభమేళాకు వెళ్లిన పుత్రరత్నం!

**హైదరాబాద్ పెన్ పవర్:**జన్మనిచ్చిన తల్లి వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే ఆమెను ఇంట్లో బంధించి భార్యా పిల్లలు, అత్తామామలను వెంటబెట్టుకొని మహా కుంభమేళాకు వెళ్లాడు ఆ కుమారుడు. ఇది జరిగిన మూడు రోజులకు ఆకలి బాధకు తాళలేక ఆమె పెడుతున్న కేకలు విని ఇరుగు పొరుగు వారు రక్షించారు. మానవతావాదులను ఆలోచింపజేసేలా ఉన్న ఈ ఘటన ఝార ండ్‌లో వెలుగుచూసింది. బాధితురాలు రామ్‌గఢ్ జిల్లా కేంద్రానికి చెందిన 65 ఏళ్ల సంజూదేవి. ఇంట్లో ఆమెను ఒక్కదాన్నే ఉంచి బయట నుంచి తాళం వేసి, భార్యా పిల్లలు, అత్తామామలను తీసుకుని సోమవారం ప్రయాగ్ రాజ్‌కు వెళ్లిపోయాడు ఆమె కుమారుడు అఖిలేశ్ కుమార్ ప్రజాపతి. ఆ రోజు నుంచి ఆమె అటుకులే తింటోంది. ఆ కాసిన్ని అటుకులూ అయిపోవడంతో ఆకలికి తాళలేక ప్లాస్టిక్ తినేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో బుధవారం ఇంట్లోంచి బిగ్గరగా కేకేలు, ఏడుపు వినిపించడంతో పక్కింటివాళ్లు మరో చోట ఉంటున్న ఆమె కుమార్తె చాందినీ దేవికి విషయాన్ని




తెలియపరిచారు. ఆమె పోలీసులకు సమాచారమివ్వడంతో వారొచ్చి తాళం పగులగొట్టి బాధితురాలిని బయటకు తెచ్చారు. పొరుగింటి వారు ఆమెకు భోజనం పెట్టి.. సపర్యలు చేసి.. చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే తల్లికి ఇంట్లో భోజనం కోసం అన్ని ఏర్పాట్లు చేసే.. తాము ప్రయాగ్ రాజ్ వెళ్లామని కుమారుడు అఖిలేశ్ కుమార్ సమర్థించుకున్నాడు. అనారోగ్యంతో ఉండటంతోనే ఆమెను తమవెంట తీసుకెళ్లలేదని చెప్పాడు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం రికార్డులు బద్దలుకొట్టిన 'బుజ్జగింపు' రాజకీయం

**హైదరాబాద్ పెన్ పవర్:** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అపూర్వమైన "బుజ్జగింపు" చర్యలుగా అభివర్ణించినందుకు రాష్ట్ర బిజెపి ఈరోజు తీవ్ర విమర్శలు చేసింది. లేబర్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ ఇటీవల జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి మరియు మీడియా ఇన్‌చార్జి తీవ్రంగా పదజాలంతో కూడిన ప్రకటనలో ఖండించారు. ప్రభుత్వ ఉత్తర్వు, దుకాణాలు మరియు స్థాపనల చట్టం ప్రకారం రంజాన్ ఉత్సవాల అంతటా–మార్చి 2 నుండి మార్చి 31 వరకు–24 గంటలు తెరిచి ఉంచడానికి వ్యాపార గృహాలను అనుమతిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బుజ్జగింపు రాజకీయాలు ఏ మేరకు చొరబడ్డాయో ఈ నిర్ణయం స్పష్టంగా తెలియజేస్తోందని అధికార ప్రతినిధి పేర్కొన్నారు. నిన్న, మైనారిటీ ముస్లిం కమ్యూనిటీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగులను వారి ఉపవాసాన్ని విరమించుకోవడానికి ఒక గంట ముందుగానే బయలుదేరడానికి ఒక మినహాయింపు ఇవ్వబడింది మరియు నేడు, వ్యాపార సంస్థలు 24/7 కార్యాచరణ మినహాయింపును పొందుతున్నట్లు మేము చూస్తున్నాము."ఇలాంటి

మినహాయింపులు గతంలో హైదరాబాద్ పాతబస్తీకి మాత్రమే పరిమితమైన ప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి చర్యలను విస్తరించాలనే నిర్ణయం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ప్రతినిధి ఉద్ఘాటించారు. "ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాలలో సహేతుకమైన వసతికి మా పార్టీ మద్దతు ఇస్తుండగా, వివిధ జనాభా సమ్మేళనాలు ఉన్న ప్రాంతాలకు ఈ మినహాయింపులను విస్తరించడం పూర్తిగా అభ్యంతరకరం" అని ఆయన అన్నారు. ఈ విధానాన్ని పూర్తిగా అమలు చేయడం వల్ల లా అండ్ ఆర్డర్ సవాళ్లకు దారి తీయవచ్చని, ముఖ్యంగా కొద్దిమంది మైనారిటీ ముస్లింలు మాత్రమే నివసించే హిందూ ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో అతను మరింతగా హెచ్చరించాడు.

"ఇటువంటి

చర్యలు అర్ధరాత్రి సమయంలో కొంతమంది దుర్మార్గుల ద్వారా అంతరాయం కలిగించే ప్రవర్తనను ప్రోత్సహిస్తాయి, మా చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలపై అనవసరమైన భారాన్ని మోపవచ్చు" అని ప్రతినిధి తెలిపారు. అన్ని వర్గాల ప్రయోజనాలను పరిరక్షించడానికి మరియు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఒక వర్గానికి వ్యతిరేకంగా మరొక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వని సమాన విధానాలను సమర్థించడానికి బిజెపి కట్టుబడి ఉంది. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా న్యాయం, సామరస్యాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని పార్టీ కోరుతోంది

## నిర్లక్ష్యంగా లారీని నడిపి ఒకరి మరణానికి కారణమైన నిందితుడికి 18 నెలల జైలు శిక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:** అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా లారీని నడిపి ఒకరి మరణానికి కారణమైన నిందితుడికి 18 నెలల జైలు శిక్షతోపాటు 5,500 రూపాయల జరిమాన విధించి శుక్రవారం జడ్జి శ్యామ్ ప్రసాద్ తీర్పు వెల్లడించారు.

వివరాల్లోకి వెళ్ళితే ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన గటికె కృష్ణమూర్తి అనే వ్యక్తి 02 మే 2018 రోజున పని నిమిత్తం రాయపట్నం నుండి ధర్మపురికి వెళ్లి తిరుగు ప్రయాణంలో రాత్రి 8 గంటలకు ద్విచక్ర వాహనం పై వస్తున్న క్రమంలో రామయ్య పల్లె బస్ స్టేజ్ వద్ద వెనుక నుండి ఏపీ 16 ఏవై 0689 గల లారీ అతివేగంగా వచ్చి వెనుక నుండి కృష్ణమూర్తి ద్విచక్ర వాహన ఢీకొట్టగా కృష్ణమూర్తి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ యొక్క ప్రమాదం సంభవించినదని తెలిసినా కూడా లారీ డ్రైవర్ జగిరి మల్లేశ్ (26)అనే వ్యక్తి అక్కడ అగాకుండా వెళ్ళగా దీన్ని గమనించిన స్థానికులు లారీని వెంబడించి రాయపట్నం దగ్గర అపి పోలీసులకు సమాచారం అందించారు. .ఈ విషయం గురించి గటికె కృష్ణమూర్తి బార్య అనురాధ ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు.సాక్షులను విచారించిన జడ్జి శ్యామ్ ప్రసాద్,జేఎంఎఫ్సీ ధర్మపురి నిందితుడైన మల్లేష్ కు 18 నెలల జైలు శిక్ష, 5,500 రూపాయల జరిమాన విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర జూడో సంఘంలో జిల్లా వాసులకు చోటు

**జగిత్యాల, పెన్ పవర్:**:తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం కార్యవర్గంలో జిల్లా వాసులకు అరుదైన అవకాశం దక్కింది. కరీంనగర్‌లోని హోటల్ మైత్రిలో బుధవారం తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఎన్నికలను నిర్వహించారు.

ఈ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఉపాధ్యాక్షులుగా జగిత్యాల జిల్లా జూడో సంఘం అధ్యక్షులు భాదినేని రాజేందర్, కార్యవర్గ సభ్యుడిగా జగిత్యాల జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి మర్రిపెల్లి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎన్ పరమేశ్వర్ ప్రకటించారు.

ఈ సందర్భంగా రాజేందర్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర జూడో సంఘం బాధ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో జగిత్యాలలో జూడో క్రీడ అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వేదికగా పలు జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి జూడో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా వీరిని తెలంగాణ జూడో సంఘం చైర్మన్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, తెలంగాణ జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండ రాజ్ కుమార్, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జగిత్యాల జిల్లా డీవైఎస్ఓ రవి కుమార్,స్కూల్ గేమ్స్ కార్యదర్శి లక్ష్మి రామ్ నాయక్ , ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం భాద్యులు నందెల్లి మహిపాల్, తుమ్మల రమేశ్ రెడ్డి, నాగిరెడ్డి సిద్దారెడ్డి, మహ్మద్ కరీం, సీహెచ్ సంపత్ రావు, జగిత్యాల జిల్లా పెటా సంఘం అధ్యక్ష కార్యదర్శులు పడాల విశ్వ ప్రసాద్, అశోక్,సీనియర్ పిడిలు, పిఈటి లు,తదితరులు అభినందించారు.

# విప్లవ పార్టీ నిర్మాణానికి కృషి చేయండి

- పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్
- ఇకమీదట పార్టీ అనుభంద ప్రజా సంఘాలు పాత పేర్లతోనే కొనసాగించాలని తీర్మానం.
- ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని ఎత్తిపట్టాలని పిలుపు.

**సూర్యాపేట ఫిబ్రవరి 21 పెన్ పవర్:**విప్లవం విందు బోజనం కాదని, అది ఎన్నో కష్ట నష్టాల గుండా కొనసాగే పోరాటం అని, అలాంటి పోరాటానికి బలమైన విప్లవ సిద్ధాంతంపై ఆదారపడిన విప్లవ పార్టీ నిర్మాణ అవసరాన్ని గుర్తించి, తీవ్రంగా శ్రమించాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం పార్టీ అధికార ప్రతినిధి బుద్ద సత్యనారాయణ అధ్యక్షతన సూర్యపేటలో పార్టీ ముఖ్యుల సమావేశం జరిగింది. సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన, సిపిఐ(ఎం.ఎల్) రాంచంద్రన్, సిపిఐ(ఎం.ఎల్) క్రాంతి మూడు విప్లవ సంస్థలు సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీగా ఐక్యమై డిసెంబర్-31, 2024 నాటికి సంవత్సరం పూర్తయిందని ప్రభాకర్ వెల్లడించారు. వ్యక్తిగత రాజకీయ అవకాశవాదులను, పదవి వ్యామోహ పరులను పార్టీ నుండి తొలగించడం వలన నేడు చంద్రపుల్లారెడ్డి పార్టీ బలమైన పార్టీగా నిలిచిందని పేర్కొన్నారు. పార్టీ, ప్రజాసంఘాల అభివృద్ధిలో ప్రతి పార్టీ సభ్యుడు కష్ట పడుతున్నాడని వెల్లడించారు. ఐక్యతలో బాగంగా సంవత్సరం కిందట పార్టీ ప్రజా సంఘాలకు ముందు “భారత” అని నిర్ణయించామని, మేదావులు, సానుభూతి పరుల సూచనల మేరకు ఇకమీదట ప్రజా సంఘాల ముందు భారత అనే పదాన్ని తొలగించి, పాత పేర్లతోనే ప్రజాసంఘాలను కొనసాగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఏదైన సరే ఆచరణ ద్వారానే సాధ్య మవుతుందని అన్నారు. అందులో బాగమే ఈ మార్పు అని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ, అమిత్ షాల బీజేపీ ప్రభుత్వం ఆదివాసి ప్రజలపై కక్ష గట్టి, మావోయిస్టుల పేరుతో అంతిమ యుద్దాన్ని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతిమ యుద్ధం ప్రజలదే కానీ, నరేంద్రమోదీ, అమిత్ షాలది కాదని ఎండగట్టారు. ఇలాంటి క్రమంలో అడవిలో ఉన్న అపారమైన నిది, నిక్షేపాలను బడా కార్పొరేట్ సంస్థల పెద్దలైన ఆదానీ, అంబానీలకు దోచిపెట్టే కుట్రలో బాగమే ఆదివాసులను, మావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో వందలాదిమందిని కాల్చి చంపుతున్నదని అన్నారు. 2026, జూన్ లోపల మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని మతతత్వ కాషాయ ప్రభుత్వం కలలు గంటుకున్నదని, ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం ఉన్నంత కాలం నగ్జల్ బరి పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయనే విషయాన్ని నరేంద్రమోదీ, అమిత్ షాలు గుర్తించాలని కోరారు. ఇప్పటికైన ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలకు తెరలేపాలని డిమాండ్ చేశారు. 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం మార్చి-8ని, ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఎత్తిపట్టాలని మల్లెపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈపై కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పీఓడబ్ల్యు(విముక్తి) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, తెలంగాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# లవర్‌తో ఆ స్పాట్‌లో దొరికిన జీహెచ్‌ఎంసి జాయింట్ కమిషనర్

**హైదరాబాద్ పెన్ పవర్:** జీహెచ్‌ఎంసిజాయింట్ కమిషనర్ వివాహేతర సంబంధం బహిర్గతమైంది. ఆయన్ని రెడ్‌హ్యాండెండ్‌గా పట్టుకున్న భార్య, ఆమె బంధువులు చితక్కొట్టారు. జానకిరామ్‌తో ఉన్న ఆ మహిళపై కూడా చేయి చేసుకున్నారు. ఆమె మెడలో బంగారు ఆభరణాలు లాక్కున్నారు. జానకిరామ్ జీహెచ్‌ఎంసి అడ్మిన్‌లో జాయింట్ కమిషనర్‌గా పని చేస్తున్నారు. అతను పెళ్లైనప్పటికీ వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. సికింద్రాబాద్‌లోని వారాసిగూడలో కాపురం కూడా పెట్టినట్టు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న భార్య కల్యాణి, ఆమె తరపు బంధువులు ఆ ఇంటిపై రైడ్ చేశారు. బంధవులతో కల్యాణి వచ్చిందని తెలుసుకున్న జానకిరామ్ బయటకు వచ్చి మాట్లాడాడు. లోపల ఉన్న మహిళ బయటకు రాకుండా తలుపు వేశాడు. చేస్తున్నది మంచిది కాదని భార్య నిలదీసింది. చెప్పేది వినాలంటూ ఆమెపై జానకిరామ్ కోపంతో మాట్లాడాడు. ఇంతలో కల్యాణితో వచ్చిన వారంతా జానకిరామ్‌పై చేయి చేసుకున్నారు. ఇలాంటి పని చేయడానికి సిగ్గులేదా అంటూ చితక్కొట్టారు.చెప్పేది వినాలి అంటున్నా వినిపించుకోకుండా తీవ్రంగా దాడి చేశారు. ఇంతలో కల్యాణితో వచ్చిన వాళ్లంతా మహిళను బయటకు తీసుకొచ్చేందుకు యత్నిస్తుంటే వద్దని జానకిరామ్ గట్టిగా అరిచాడు. ఆ పిల్లను ఏం చేయొద్దని చెప్పుకొచ్చాడు. దీంతో మరోసారి జానకిరామ్‌పై చేయిచేసుకున్నారు. భార్య వద్దని చెబుతున్నా వచ్చిన వారు మాత్రం జానకిరామ్ పని పట్టారు. ఇంతలో తలుపును తోసుకుంటూ లోపల ఉన్న మహిళను బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఆమె బాత్రూమ్‌లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. అయినా మహిళలు గట్టిగా నెట్టి ఆమెపై కూడా చేయి చేసుకున్నారు. ఆమె బోరున ఏడుస్తూనే ఉంది. తన జీవితాన్ని ఎందుకు నాశనం చేశావంటూ కల్యాణి చెంపపై గట్టిగా కొట్టింది. మెడలో ఉన్న నగలు లాక్కున్నారు. ఇద్దర్నీ స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్‌కు అప్పగించారు

## పరీక్షల నిర్వహణపై కలెక్టర్ సమిక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రూప్ -2,ఇంటర్మీడియట్,పదవ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్.పీ దామోదర్ ,సంయుక్త కలెక్టర్ గోపాలక్రిష్ణ , జిల్లా అదికారులు పాల్గోన్నారు. విద్యార్ధులు పరీక్షకు హాజరయే సమయంలో అనుసరించాల్సిన విదానాలను వివరించారు.కేంద్రాలకు వెళ్లేటప్పుడు తమతో ఎలాంటి పరికరాలను అనుమతించమని, విద్యార్ధులు ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## మిర్చి క్వింటాల్ కు కనీసం రూ.11, 600



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్‌లో మిర్చి రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. రైతులను ఆదుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనే డిస్కషన్స్ జరుగుతున్నట్టు వెల్లడించారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశంలో కేంద్రమంత్రులు రామ్మోహన్, పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. మిర్చి రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలు చర్చించారు. ఢిల్లీలో జరిగిన కీలక సమావేశంలో మిర్చి రైతులను ఆదుకునేందుకు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం కింద ఎంత వరకు సాయం చేయొచ్చు అనే అంశాన్ని చర్చించారు. ఇలా ఆదుకుంటూనే ఎగుమతులు పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా మాట్లాడినట్టు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ప్రస్తుతం అన్ని పెట్టుబడులు కలుపుకొని మిర్చి రైతుకు క్వింటాకు రూ.11,600 ఖర్చు అవుతున్నట్టు రాష్ట్రం తెలిపింది. అంతుకు మించి వచ్చేందుకు సాయం చేసేందుకు కేంద్రం రెడీగా ఉందని రామ్ తెలిపారు. అంతర్జాతీయంగా ఉన్న సమస్యలను అధిగమించి మిర్చి ఎగుమతులు ఎలా పెంచుకోవాలి, ఐకార్ ద్వారా రైతులను ఎలా ఆదుకోవాలి అనే అంశాలపై ఈ సమావేశంలో ఎక్కువ దృష్టి పెట్టారు. ప్రస్తుతం మార్కెట్ ధరకు, రైతుల ఖర్చులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఎగుమతిదారులతో కూడా సమావేశమై వారి నుంచి కూడా సూచనలు తీసుకోవాలని తేల్చారు. సమస్యను కేంద్రం దృష్టికి తీసుకొచ్చిన వెంటనే కేంద్రమంత్రి సమావేశమై మిర్చి రైతులపై చర్చించినట్టు కేంద్రమంత్రులు తెలిపారు.

## బిర్యాని కి డబ్బులు అడిగారని హోటల్ సిబ్బంది పై దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:**బిర్యాని కి డబ్బులు అడిగారని హోటల్ సిబ్బంది పై దాడి జరిగింది. లాలగూడ లోని సూపర్ స్టార్ హోటల్ లో ఘటన జరిగింది. బిర్యాని కి డబ్బులు అడగడంతో రాడ్డు తో హోటల్ ఫర్నిచర్ ధ్వంసం చేయడంతో పాటు సిబ్బంది పై దాడికి దుండగుడు దిగాడు. ఘటనలో హోటల్ సిబ్బంది కి తీవ్రగాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. హోటల్ యాజమాన్యం పిర్యాదు మేరకు లాలాగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రతి రోజు తనకు బిర్యాని ఇవ్వాలని బెదిరిస్తున్నాడని, ఇవ్వకపోతే దాడులకు దిగుతున్నాడని హోటల్ యాజమాన్యంఅంటోంది.

# ఎల్ ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీకి స్కెచ్

**హైదరాబాద్ పెన్ పవర్:**లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) పేరుతో కాంగ్రెస్ నేతలు రూ.50 వేల కోట్ల దండుకునేందుకు స్కెచ్ వేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ పేరిట పైసలు ఎవరూ చెల్లించొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజలకు ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని గత ఎన్నికల్లో హామీలిచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు డబ్బులు ఎందుకు దండుకోవాలనుకుంటున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నేటి సీఎం, నాటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కలు మాట్లాడిన మాటల వీడియో క్లిప్పింగ్స్ ను బండి సంజయ్ మీడియాకు విడుదల చేశారు. ఇచ్చిన మాట మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందేనని, లేనిపక్షంలో ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక నేతలు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఇతర నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే...

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను, ఉద్యోగులను, ఉపాధ్యాయులను నిండా ముంచింది. ఇచ్చిన హామీలేవీ అమలు చేయలేదు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ వంటి ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని మాట తప్పారు? 25 వేల ఉద్యోగాలకు నోటిఫికేన్ ఇచ్చి .. వాటిలో ఇప్పటి వరకు ఒక్కటి కూడా భర్తీ చేయలేదు. నియామకాల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో కొనసాగుతోంది. కానీ ఏకంగా 55 వేల పోస్టులను భర్తీ చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. ఈ పోస్టులన్నీ గత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల ఫలితమే.

యువతకు నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాట తప్పారు. 14 నెలల పాలనలో ఒక్కో నిరుద్యోగికి 56 వేల రూపాయలు కాంగ్రెస్ బాకీ పడింది. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లినీచకపోవడంతో 7,500 కోట్ల బకాయిలు పేరుకు పోయినయ్. దీనివల్ల విద్యాసంస్థల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొంది. 15 శాతం కమీషన్ ఇస్తేనే ఫీజు రీయంబర్స్ మెంట్ బిల్లులు చెల్లిస్తామని కొందరు మంత్రులు చెబుతున్నారట. ఇంతకంటే దుర్మార్గం ఇంకేమైనా ఉందా?

ఉద్యోగ, ఉపాధ్యాయులు తొలి పీఆర్సీ జాప్యంవల్ల 21 నెలల పాటు నష్టపోయారు. ఇప్పుడు రెండో పీఆర్సీని నేటికీ అమలు చేయకపోవడంవల్ల 20 నెలలుగా నష్టం జరుగుతూనే ఉన్నా కాంగ్రెస్ పట్టించుకోవడం లేదు. 317 జీవో తెచ్చి కేసీఆర్ ప్రభుత్వం చెట్టుకొకరిని పుట్టకొకరిని చేస్తే ఈ జీవోను సవరించి న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల మీద కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో అమలు చేసి చర్యలు తీసుకోలేదు. 5 డీఏలు పెండింగ్ లో పెట్టింది. సరెండర్ లీవ్స్ ఎన్ క్యాష్ మెంట్ చేసుకునే అవకాశం లేదు. ఆఖరికి జీతం పైసల్లోంచి దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇవ్వడం లేదు.

పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్ బకాయిలు మొత్తం కలిపితే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 8 వేల 200 కోట్లు బాకీ పడ్డది. గత ఏడాది(2024లో) 8 వేల మంది ఉద్యోగులు రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నరు. వీళ్ల రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలే... ఇప్పటి వరకు ఒక్కరికి కూడా బెన్ ఫిట్స్ ఇయ్యలే..

ఆశ్చర్యమేందంటే ఉద్యోగులకు రెగ్యులర్ గా చెల్లించాల్సిన వివిధ రకాల బిల్లుల పైసలమీద కూడా కాంగ్రెసోళ్లు సీలింగ్ (పరిమితి) పెట్టిర్రు. నెలకు వెయ్యి కోట్లదాకా చెల్లించాల్సి ఉండగా... 300 కోట్ల కంటే ఎక్కవ రిలీజ్ చేయొద్దని ఆదేశాలిచ్చింది. ఇదేందని అడిగితే పైసల్లేవని అంటున్నరు...నెలల తరబడి ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ బిల్లుల కోసం, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ కోసం, జీపీఎఫ్ లో దాచుకున్న సొమ్ము కోసం ఆర్థిక మంత్రి పేషీ చుట్టూ.. ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నరు. ఆ పైసలు రాక బిడ్డల పెళ్లిళ్లను వాయిదా వేసుకుంటున్నరు. కుటుంబాలు గడవక, చేయిచాచి అప్పులు అడగలేక లోలోన కుమిలి కుమిలిపోయి గుండె ఆగి చనిపోతున్నరు. హెల్త్ కార్డులు కూడా సక్కగ పనిచేయట్లే. మెడికల్ బిల్లులు ఇయ్యకుండా సతాయించే.విద్యా వ్యవస్థ పరిస్థితి ఘోరం. బడ్జెట్ లో 15 శాతం నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. మొన్నటి బడ్జెట్ లో సగం కూడా (7 శాతమే) నిధులు కేటాయించలే. కేటాయించిన బడ్జెట్ లోనూ కోతలే కన్పిస్తున్నయ్. స్కూళ్లు, కాలేజీల్లో సరైన సౌకర్యాల్లేవ్. రెగ్యులర్ హెడ్మాస్టర్లు లేరు. మండలాల్లో రెగ్యులర్ ఎంఈవోలే లేరు. సగానికిపైగా జిల్లాల్లో ఇంకా ఇంఛార్జీ డీఈవోల పాలనే కొనసాగుతోంది. స్కూళ్లలో చాక్ పీసులకు కూడా పైసల్లేవ్. స్కావెంజర్లు లేరు.

పట్ట భద్రుల, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన బీజేపీ చేసిన పోరాటాలను, త్యాగాలు చేసింది బీజేపీ మాత్రమే. జీతాల కోసం కొట్లాడి ఫస్ట్ నాడు జీతమొచ్చేలా చేసినం. బదిలీలు, ప్రమోషన్ల కోసం లాఠీదెబ్బలు తిని సాధించినం. 317 జీవోపై యుద్ధం చేసి జైలుకు వెళ్లినం. గ్రూప్1 పేపర్ లీకేజీపై కొట్లాడితే హిందీ పేపర్ లీకేజీ అంటూ దొంగ కేసు పెడితే జైలుకు పోయినా భయపడలే. జిల్లాల్లో నిరుద్యోగ మార్చ్ చేసినం.కుల గణన అంతా తప్పుల తడక. బీసీ జనాభాను తగ్గించే కుట్ర జరుగుతోంది. బీసీ జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెబుతూ అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తే... ఇక మిగిలేది 32 శాతమే. ముస్లిం రిజర్వేషన్లకు మేం బరాబర్ వ్యతిరేకం. ముస్లింలను కలిపి బీసీ బిల్లు పంపితే కేంద్రం నుండి మళ్లీ వెనక్కు పంపి తీరుతాం. ముస్లింలను తీసేసి 42 శాతం బిల్లు పంపితేనే కేంద్రాన్ని ఒప్పిస్తాం... బీసీ రిజర్వేషన్ల పేరుతో ప్రజలను మోసం చేసినందుకు కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో టెన్ జనపథ్, ఏఐసీసీ కార్యాలయం వద్ద, హైదరాబాద్ లో గాంధీ భవన్ వద్ద ధర్నా చేయాలి.



మేం వాస్తవాలు మాట్లాడుతుంటే కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే కేంద్ర బడ్జెట్, రాష్ట్ర బడ్జెట్ పై బహిరంగ చర్చకు రావాలి. ఈ బడ్జెట్ లో రాష్ట్రానికి 1.08 లక్షల కోట్లు ఇచ్చినం. లెక్కా పైసలతో సహా వివరించేందుకు నేనే వస్తా.... మీ బడ్జెట్ లో చేసిన మోసాలను కూడా వివరిస్తా... మీరూ రండి. ఎవరేం చేశారో ప్రజల ముందుంచుదాం. గతేడాది రాష్ట్ర బడ్జెట్ లో ఇండ్ల నిర్మాణం కోసం కేటాయించిన 7 వేల కోట్ల సంగతి కూడా తేలుద్దాం.

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ ఆర్ఎస్ (లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం) పేరుతో రూ.50 వేల కోట్లు దండుకునేందుకు సిద్ధమైంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్, సీతక్క తదితరులు చెప్పిందేమిటి? చేస్తున్నదేమిటి? “ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేస్తాం. పైసలు తీసుకోం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేస్తాం... బీఆర్ఎస్ చేస్తానంటే చేయించుకోకండి”అని మీరు చెప్పింది నిజం కాదా? ఇదిగో ఆధారాలు..(వీడియో క్లిప్ ను విడుదల చేశారు). ఆనాడు రేవంత్ రెడ్డి ఏమన్నడు.. బీఆర్ఎస్ పోయింది...ఎల్ ఆర్ఎస్ వచ్చింది. రేపు ఎంఆర్ఎస్ (మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం) ను కూడా కేసీఆర్ తెస్తడని అనలేదా? మరి మీరు చేస్తుందేమిటి? ఎల్ఆర్ఎస్ తో పైసలు దండుకోవాలనుకుంటున్నారా? ఆ పైసలు చాలవని రేపు మనిషి పుట్టినా, చచ్చినా కూడా పైసలు కట్టాలని డీఆర్ఎస్ (డెత్ రెగ్యులరైజేషన్ స్కీం) బీఆర్ఎస్(బర్త్ రెగ్యులరైజేషన్ స్కీం) తెస్తారా? ఏంది? తెచ్చినా తెస్తారు...

# రైతు మాఫీ కాలేదంటూ గాంధీభవన్ వద్ద ధర్నా

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ గాంధీభవన్ వద్ద రైతు ధర్నా చేపట్టారు. తనకు రుణమాఫీ కాలేదని నల్గొండ జిల్లాకు చెందిన ఆందోళన వ్యక్తం చేస్తున్న వీడియో వైరల్ అవుతోంది. ఈ రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ సమాధానం చెబుతుందని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. రైతు రుణమాఫీ తెలంగాణలో మరోసారి హాట్ టాపిక్ అయ్యింది. తనకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాలేదంటూ ఓ రైతు ఏకంగా గాంధీభవన్ వద్దే ధర్నాకు దిగడం సంచలనంగా మారుతోంది. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతున్న విషయాలు ఆయన ధర్నా విజువల్స్‌ను బీఆర్ఎస్ సోషల్ మీడియా వైరల్ చేస్తోంది. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నిస్తోంది.

రుణమాఫీ కాలే : యాదగిరి

నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన తోట యాదగిరి గాంధీ భవన్‌లో నిరసన తెలిపారు. “రుణమాఫీ కావాలె కచ్చితంగా. బ్యాంకుకు రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి అన్నారు. వాళ్లు అన్నట్టుగానే వచ్చారు. రెండు లక్షలు మాఫీ చేస్తారని ఆశతో ప్రతి రైతు కానీ, కూలీలు కానీ, ప్రజలంతా రేవంత్ రెడ్డి గెలవాలని ఓట్లు వేసి గెలిపించనం. మా బ్యాంకు రుణం మాఫీ కాలేదు. బ్యాంకు అధికారులతో మాట్లాడి రెండు లక్షలు మాఫీ చేస్తే మిగతా డబ్బులు మేం కట్టుకుంటాం. ప్రగతి భవన్ నాకు తెలవదు. అందుకే గాంధీ భవన్ వద్దకు వచ్చినా. స్పష్టంగా నాకు రెండు లక్షల రుణమాఫీ చేయాలే. 55 క్వింటాల 85 కిలోలు అమ్మిన. దానికి బోనస్ కూడా ఇంత వరకు రాలే. ఇటు బోనస్ రాలే. అటు రుణమాఫీ కాలే. పింఛ్ కూడా లేదు. మా అబ్బాయికి కరోనా వస్తే 25 లక్షలు ఖర్చు అయింది. అలాంటి ఇబ్బందులు ఉన్నాయి కాబట్టే బ్యాంకుకు కట్టలేకపోయినం. నాకు ముగ్గురు పిల్లలు. అందుకే రెండు లక్షల రుణమాఫీ చేస్తే సంతోషం. వాళ్లు నాకు హామీ ఇచ్చే వరకు నేను కదలను. జైల్లో వేసినా నేను సిద్ధమే. “ అని రైతులు చెబుతున్న వీడియో వైరల్ అవుతుంది. “

బీఆర్ఎస్‌కు దొరికిన అస్త్రం

ఈ వీడియోను బీఆర్ఎస్ పార్టీతోపాటు ఆ పార్టీ నేతలంతా తమ హ్యాండిల్స్‌లో షేర్ చేస్తున్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. అందమైన కట్టుకథలు అబద్దాలతో రుణమాఫీపై ఇన్ని రోజులు ముఖ్యమంత్రి రేవంత్ చేస్తున్న తప్పు ప్రచారం బహిర్గతమైందన్నారు. ఇప్పుడు గాంధీ భవన్‌లో నిరసన చేసిన యాదగిరికి ఏం సమాధానం చెపుతారని నిలదీశారు. ఆరు గ్యారంటీలపై ప్రజలు గాంధీ భవన్‌కు వచ్చి నిలదీయక ముందే చేసిన తప్పులు సరి చేసుకొని హామీలు నెరవేర్చాలని సూచిస్తున్నారు. ఇంకా కళ్లు తెరవకుంటే గాంధీభవన్ నుంచి జూబ్లీహిల్స్ ప్యాలెస్ వరకు జనాలు క్యూకడతారని హెచ్చరించారు.నల్గొండ నుంచి వచ్చిన యాదగిరి పోరాటానికి హరీష్ అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రజలంతా కాంగ్రెస్ మోసాలపై కొట్లాడాలని పిలుపునిచ్చారు.